# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం


విజయవాడ | సంపుటి:13 | సంచిక:302 | మంగళవారం | ఏప్రిల్ 15, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం

-ఎస్సీ పిల్లలకు అత్యున్నతమైన విద్య అందించడమే లక్ష్యం

-మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం

-గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేస్తే... మేము నిర్మిస్తున్నాం..

-దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్

-అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది

-అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

-తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ప్రభుత్వ సాయంతో నాడు విదేశాల్లో చదివి, నేడు ఉద్యోగం చేస్తున్న వారితో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత పాలకులు కక్షపూరితంగా అమరావతిని నాశనం చేశారని, ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు అన్నారు. తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

భారత ప్రజాస్వామ్యానికి దశ- దిశ చూపిన అంబేద్కర్ : 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. సామాజిక న్యాయం, మౌలికహక్కులు, సమానత్వం గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు.

మిగతా 2లో



# బియ్యం మాఫీయా గాళ్లకు కళ్లెం వేయలేరా...!?

-మాఫీయా గుట్టువిప్పితే దాడులు చేసినా పట్టించుకోరా..?

-డాన్,డాన్ సైన్యమంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తుంటే..

-తిరువూరు దాడి చేసినా దండన లేక పోయే...

-పేదవాడి బియ్యం పట్టుబడిన చర్యలు శూన్యమే...

-లారీలకు లారీలు పట్టుబడుతున్నా ఉలుకు పలుకు లేకపోతుంటే..

-రేషన్ మాఫీయా అన్నది ఉన్మాదం లా ఉంటుంటే...

-పేదవాడి పేరు చెప్పి పంది కొక్కుల పాలు చేస్తుంటే...

-నిఘా వ్యవస్థ లకు చేస్తులుడిగి ఉన్నాయా...

-ప్రభుత్వ జీతాలు ఇచ్చేది దేనికోసం...

-పేదవాడి పొట్ట కొట్టడానికా ఈ పెద్ద పెద్ద అధికార యంత్రాంగం...

-సమాచారం ఇస్తేనే పట్టుకుంటారా...

-లేదంటే సంచులు నింపుకునే పనిలో ఉంటారా...

-షిప్ ను సీజ్ చేస్తే సరుకు ఆగిపోతుందా...

-మాఫీయా గాళ్ల మామూళ్ల మత్తు అంత బాగుందా...

-45 రూపాయలు పెట్టి ఉచితం

-రూపాయలకు అమ్ముకుంటున్నారంటే...

-లోపం ఎక్కడుంది...ఆచరణలో నా..అమలు లోనా..

-సైకిల్ దొంగకు ఉన్న శిక్ష బియ్యం దొంగకు లేకపోయేనే..

-కడుపు కోసం కన్నం వేస్తే కట కటాల పాలు అవుతుంటే ..

-కోట్ల కోసం కోటా బియ్యం కొల్లగొడుతుంటే కనిపించదా...

-సొంత డబ్బా కోసం మీడియా కావాలి...

-అదే మీడియాలో కథనాలు రాస్తే కళ్ళకు గంతలు కట్టుకుంటారా...

-గన్నీ బ్యాగులతో దొరుకుతుంటే అడ్డుకట్ట వేయలేక పోతుంటే...

-ఈ అధికార వ్యవస్థ గాడి తప్పలేదంటారా...

-గూండాలకు గులాం గిరి చేసే గవర్నమెంట్ అవసరమా...

-గరీబోడికి గుప్పెడు మెతుకులు కూడా ఇవ్వలేరా..

-ఇదేమి ప్రభుత్వం...ఇంకెందుకు ఈ అలసత్వం...

పూర్తి వివరాలు వచ్చే సంచిక





# అంబేద్కర్ కలలన్నీ కాంగ్రెస్ వల్లే నాశనం

హర్యానా: కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ వాళ్లను కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది.

మిగతా 2లో



# రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలటట

-ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన

-మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం

-అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న

-గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో ఏం చేశారో చెప్పాలని నిలదీత

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

రాజధాని అమరావతి అంశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం సమీకరించిన సుమారు 34 వేల ఎకరాల భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వకుండా, కొత్తగా వేల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా, ఇతర మార్గాల్లో సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉంది

-కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హర్యానాలో స్పందించిన ప్రధాని మోదీ

-ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని ఇదే కాంగ్రెస్ పాలన అని ఆగ్రహం

2

## అవంతి రొయ్యల ఫ్యాక్టరీలో ఫుడ్ పాయిజన్

-26 మందికి అస్వస్థత....

-గత మూడు రోజుల నుండి నడుస్తున్న రహస్య తంతు...

-ఐదుగురు ఇంకా కోలుకోవాల్సి ఉంది....

-జగ్గంపేటలో వైద్యశాల అందిస్తున్న అవంతి ఫ్యాక్టరీ అధికారులు....

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పరిశీలన

-అవంతి ఫ్యాక్టరీ నిర్లక్ష్య



2



వైఖరితో పలువురికి అనేక విధాలుగా కష్టాలు, నష్టాలు...

ప్రజాభూమి

## ఏపీ మద్యం కుంభకోణం.. కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో సోదాలు

ప్రజాభూమి, హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా ఏకకాలంలో సోదాలు జరుగుతున్నాయి. మరోవైపు ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారు. దీంతో ఆయన కోసం 10 ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.



# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగం ఒక పేపరో, పుస్తకం కాదు... పవిత్రమైన గ్రంథం. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్. ఆయన ఏ ఒక్కరి వ్యక్తో, ఓ వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివాడు.

**దళితుల సంక్షేమం టీడీపీతోనే :**

పార్టీ ఆవిర్భావం నుంచి దళితుల సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తోంది. 2002లో ముందగుడు కార్యక్రమం పెట్టాం. స్టడీ సెంటర్లు పెట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలను చదవించాం. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా పేద విద్యార్థులను చదివిస్తాం. ఈ పథకాన్ని మరింత మెరుగుపరుస్తాం. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 15 లక్షలు, బీసీ, ఈబీసీ, కాపు, మైనారిటీ విద్యార్థులకు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేశాం. సుమారు 7 వేల మందిని చదివించాం. ఇందుకోసం రూ. 467 కోట్లు వెచ్చించాం. 2014-2019 మధ్య 619 మంది ఎస్సీ విద్యార్థులకు, 55 మంది ఎస్టీ విద్యార్థులను చదివించాం. ఇందుకోసం రూ. 50 కోట్లు వ్యయం చేశాం. గత ప్రభుత్వం కేవలం 430 మందినే చదివించింది. దీన్నిబట్టి పేదలపై వారికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ ప్లాన్ తెచ్చాం. ఎస్సీ రైతుల కోసం రూ. 1,300 కోట్లు, హార్టికల్చర్ రంగంలోని ఎస్సీల కోసం రూ. 130 కోట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ. 1,253 కోట్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ. 1,200 కోట్లు, జలజీవన్ మిషన్ కింద రూ. 478 కోట్లు ఖర్చు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ.1,331 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ. యూనిట్ కు 2.09 పైసలు ఇస్తాం. దీనివల్ల మీ ఆదాయం పెరుగుతుంది. నెలకు మీరు 100 యూనిట్లు ఇస్తే రూ. 210 రూపాయిలు మీ అకౌంట్ లో పడతాయి. ఏడాదికి రూ.2500 నుంచి 3000 వేల వరకూ అదనపు ఆదాయం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తాం. ఇందుకోసం రూ. 780 కోట్లు ఇందుకు ఖర్చవుతుంది. ఏ సమాజం పురోగతి అయినా ఆ సమాజంలోని బలహీన వర్గాల పురోగతిపై ఆధారపడుతుందని అంబేద్కర్ అన్నారు. ఒక ప్రముఖ వ్యక్తికి గొప్ప వ్యక్తికి వ్యత్యాసం ఏమంటే గొప్పవ్యక్తి సమాజసేవకుడిగా ఉండేందుకు సిద్ధపడతాడు. గొప్ప వ్యక్తి కావాలంటే పేదలకు అండగా నిలబడి వారిని పైకి తేవాలి. అప్పుడు మీరు గొప్ప వ్యక్తులవుతారు. నేను ఇచ్చిన మాట ప్రకారం పేదలకు అండగా నిలబడతాను. పేదలే దేవుళ్లు సమాజమే దేవాలయం అని చెప్పిన ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మంచి స్థానాల్లో ఉన్నారు. 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ నిలుస్తుంది.

**ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి :**

గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. ఎడారి, స్మశానం అని ఎగతాళి చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిపై విష ప్రచారం చేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్‌ఆర్ఎమ్, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం.

**కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ :**

నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నేను ఎప్పుడూ చూడని రాజకీయం ఆ ఐదేళ్లలో చూశాను. నాలాంటి వారు కూడా బయటకు రాలేని పరిస్థితి. కష్టాలన్నీ పోయాయి. మన పాలనలో స్వర్ణయుగం రానుంది. గత పాలనలో ప్రజలను సభలకు బలవంతంగా తీసుకొచ్చేవారు. ప్రజలు పారిపోతుంటే చుట్టూ కంద కాలు తవ్వారు. పాలకులు హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లు కూల్చేవారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో జనసేన, బీజేపీతో కలిసి కూటమిగా ఎన్నికలకు వెళ్లాం. అద్వితీయమైన గెలుపును ప్రజలు అందించారు. 10 నెలల్లో ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సూపర్ సిక్స్ ద్వారా పేదలకు అండగా నిలబడ్డాం. దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఓ వైపు సంక్షేమం -అభివృద్ధి, మరోవైపు సుపరిపాలన... ఇదే ఎన్డీఏ ప్రభుత్వ విధానమని గర్వంగా చెబుతున్నాను.

**కుల వివక్షపై పోరాడాం :**

పార్టీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై తెలుగుదేశం యుద్ధం చేసింది. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. మొదటిసారిగా దళితుణ్ణి లోక్ సభ స్పీకర్ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్‌గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించారు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్‌కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ గారి ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్. నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది.

**అర్హులందరికీ సంక్షేమం :**

ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణం, సొంతింటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒకప్పుడు రోడ్లు సరిగా ఉండేవి కావు. టెలిఫోన్ సౌకర్యం సరిగా లేదు. ఒకప్పుడు చదువుకోవాలంటే స్కూళ్లు లేవు, ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యంలో అన్నీ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ లైసెన్స్ వస్తేనే ఇండస్ట్రీ పెట్టాలి. ఇప్పుడు తెలివి ఉంటే చాలు ఇండస్ట్రీ పెట్టొచ్చు. ఆదాయంతో పాటు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. దీన్ని అరికట్టాలి.

**విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు :**

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు





# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాభూమి పలాస:

బడుగు బలహీనవర్గాల అభ్యున్నత కోసం అంటరానితనం కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కాశిబుగ్గ బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంత్ సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మొగలిపాడులో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గౌత శిరీష ఆవిష్కరించారు.

అనంతరం పూలమాలవేసి ఆయనకు నివాళులర్పించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశ సాధనకై యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో విక్టర్ రావు బడ నాగరాజు నవీను, కామేష్ కృష్ణారావు సూర్యనారాయణ మల్లేష్ చిన్ని నోములు కృష్ణమూర్తి నరసింహులు ఆత్మారావు శివాజీ కృష్ణారావు కృష్ణ కుమార్ ప్రకాష్ రావు పాపారావు రామారావు అందరూ పాల్గొన్నారు

# రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట

మొదటిపేజీ తరువాయి

"ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట. అందులో అద్భుత ప్రపంచం కడతాడట. అరచేతిలో వైకుంఠం చూపించడం, AI పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్లు నమ్మించడం ఒక్క బాబు గారికే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదు. కూటమి ప్రభుత్వానికి భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డడం మా ఉద్దేశం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా పాడుబడిన భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా... ఒక రూపం అంటూ తీసుకురాకుండా... చిత్రాలతో విచిత్రాలు చేస్తూ... ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా? ఫేజ్-1 లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు?... ఈ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# అవంతి రొయ్యల ఫ్యాక్టరీలో ఫుడ్ పాయిజన్

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన అవంతి రొయ్యల ఫ్యాక్టరీలో గత మూడు రోజుల నుండి ఫుడ్ పాయిజన్ అయ్యి 26 మంది అస్వస్థత గురి అయ్యారు. మొదటి రోజున ఆరుగురు రెండవ రోజున 9 మంది మూడో రోజున 11 మంది వాంతులు విరోచనాలతో ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారు అస్వస్థతకు గురైనట్లుగా ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల ద్వారా అందిన సమాచారం మేరకు తెలిసింది. దూర ప్రాంతాల నుండి ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి సమీపంలో ఉన్న అవంతి రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేసేందుకు వచ్చిన ఆడవారికి అంతేకాక ఒరిస్సా ఛత్తీస్గఢ్ తదితర ప్రాంతాల నుండి ఆడ మగవారికి కూడా ఈ ఫ్యాక్టరీలో మధ్యాహ్నం భోజన వసతి సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ భోజన వసతి సౌకర్యాలలో ఏ ఒక్కరికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరగదు. అంతా ఫ్యాక్టరీ యాజమాన్యమే మేస్త్రులను నియమించి వారి ద్వారా ఆహార పదార్థాలను తయారు చేయడం తొలుత నుండి కొనసాగుతూ వస్తుంది. ఈ ఫ్యాక్టరీలో సుమారు ప్రతి షిఫ్ట్ కి 300 మంది కార్మికులు పనిచేయడం జరుగుతుంది. వీరి సౌకర్యార్థం ఫ్యాక్టరీలో భోజన సదుపాయంతో పాటు టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తారు. గత మూడు రోజుల క్రితం ఈ ఆహార పదార్థాలలో మరి ఏమైతే కలుషితం జరిగిందో జరిగిందో తెలియదు గానీ 26 మందికి ఇప్పటివరకు ఫుట్ పాయిజన్ జరిగి వైద్య సేవలు పొందారు. ఇప్పటివరకు 21 మంది కోలుకోగా మిగతా ఐదుగురు కోలుకోవాల్సి ఉందని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది. అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణలో వైద్య బృందం అవంతి ఫ్యాక్టరీలోని ఆహారసాలను వంటసాలను చుట్టుపక్కల ప్రాంతాలను మంచినీటిని శాంపిల్స్ ను సేకరించి వాటిపై పరీక్షలు నిర్వహించేందుకు వాటిని విశాఖపట్నం పంపడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే ఫుడ్ పాయిజన్ జరిగిందే కానీ అది ఇతర ప్రాంతాల నుండి కొనుక్కొని వచ్చిన వారికి మాత్రమే జరిగిందని వెల్లడించడం అనుమానాస్పదంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏలేశ్వరం మండల రెవెన్యూ అధికారు లు వైద్య ఆరోగ్య బృందం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తదితరులు అవంతి ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది గానీ నిజమైన వాస్తవాలను మరుగుపరిచినట్లుగా వారి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు బట్టి తెలుస్తుంది. అయితే ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వ అధికారులు కుమ్మక్కయి కార్మికులకు భవిష్యత్తుకు అడ్డంగిగా మారుతూ ప్రకటన చేస్తున్నారని ఆవేదనంగా పరిశీలిస్తే వీరి మాటల్లో కార్మికులకు అన్యాయం చేస్తున్నారని పలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తితో పాటు టిడిపి శ్రేణులు సోమవారం ఈ సంఘటనలో ఉన్న బాధపడుతూ జగ్గంపేట ప్రైవేట్ ఆస్పత్రిలో కోలు కుంటున్నా బాధితులను పరామర్శించారు. వారిని ఓదార్చి వారికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు చేయాలని ప్రజాసంఘాలు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాయి. గత సంవత్సరం కాలంగా ఈ ఫ్యాక్టరీలో అనేక ఇలాంటి సంఘటనలు జరగడమే కాకుండా ఇద్దరు ముగ్గురు మృతి చెందినట్లు కూడా ఆ ఫ్యాక్టరీ పై ఆరోపణలు ఉన్నాయి. అవంతి ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం కూడా ఆమోదయోగ్యంగా లేదని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు ఆక్షేపించారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చుకోకపోతే తాము రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అంబేద్కర్ కలలన్నీ కాంగ్రెస్ వల్లే నాశనం

మొదటిపేజీ తరువాయి

కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లీం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లీం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లీంలు, పస్మాండ ముస్లీంలు, ముస్లీం మహిళలు, ముస్లీం వితంతు మహిళలు, ముస్లీం పిల్లలు వారి హక్కులను పొందుతారు.

ఇదే నిజమైన సామాజిక న్యాయం' అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు.కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్‌సీ, ఎస్‌టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్ ధన్ ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి ఉన్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు' అని మోదీ అన్నారు.

# అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉంది

హర్యానా:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.



# టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు పవన్ సతీమణి విరాళం

## -కుమారుడు మార్క్ శంకర్ పేరుతో రూ.17 లక్షలు అందజేత

## - స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు

ప్రజాభూమి ప్రతినిధి ,తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీ అన్నదానం ట్రస్టుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవా విరాళం ఇచ్చారు. కుమారుడు మార్క్ శంకర్ పేరుతో ఒకపూట మధ్యాహ్నం అన్నవితరణకు అయ్యే ఖర్చు రూ.17,00,000 విరాళంగా అందజేశారు. నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు వడ్డించారు. ఆ తర్వాత భక్తులతో కలిసి ఆమె కూడా అన్నప్రసాదం స్వీకరించారు. అన్నప్రసాదాలు ఎలా ఉన్నాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆరా తీయగా బాగున్నాయని అన్నా లెజినోవా చెప్పారు. ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న పవన్ సతీమణి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదాలు స్వీక రించారు. వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో: పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్‌శ ంక ర్ అ గ్నిప్రమాద ం నుంచి బయటడి కోలుకున్న నేపథ్యంలో పవన్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందురోజే తలనీలాలు సమర్పించి తిరుమలలో బసచేసిన ఆమె ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ అన్నాలెజినోవా వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్సు వద్ద లెజినోవాకు టీటీడీ అధికారి హరింద్రనాథ్ స్వాగతం పలికారు.అన్నాలెజినోవా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ సిబ్బంది లెజినోవాకు తిరుమలేశుడి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం అన్నాలెజినోవా ఆలయం ఎదుట ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించారు. బేడీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని గాయత్రి నిలయం అతిథి గృహానికి వెళ్లారు. ఉదయం 10 గంటలకు తరిగొండ వెంగమాంబ అన్నవితరణ కేంద్రానికి అన్నాలెజినోవా చేరుకొని అన్నప్రసాదాలు స్వీకరించారు.



## ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్ లో అంబేద్కర్ 134 వ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని ఘనంగా సోమవారం నిర్వహించారు.అణగారిన వర్గానికి అంబేద్కర్ జీవనజ్యోతి అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి, కుల వ్యవస్థ ఉన్నది, కులం ఉపరితల అంశం కాదు, పునాది అంశం ఈ దేశంలో వర్గ పోరాటం విజయవంతమే. కుల నిర్మూలన కోసం పెట్టుబడిదారీ విధానానికి బ్రాహ్మణీయం హిందుత్వ పాసిజానికి వ్యతిరేక సంకల్పంతో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు మాట్లాడుతూబ్రాహ్మణీయ హిందూత్వానికి ప్రతికైన బిజెపి ప్రభుత్వం తరుపున ప్రధాని మోడీ ఈనెల 14 అంబేద్కర్ జయంతిని జరపవలసిందిగా ఇచ్చిన ప్రకటనలో బూటకత్వాన్ని ప్రజలు అర్థం చేసు కుంటున్నారని వ్యాఖ్యానించారు. దళిత ఆదివాసి ప్రజల రాజ్యాంగ హక్కులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ అనేక చట్టాలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చేందుకు విఫల యత్నంచేస్తుంది అని అన్నారు. రిజర్వేషన్లు నిలిపివేయాలని వివిధ మార్గాలలో అర్హులకు రిజర్వేషన్లు అందకుండా చేస్తుంది, గోరక్షణ పేరుతో హత్యలు దళిత ఆదివాసి ప్రజల ఆచార సాంప్రదాయాలపై దాడులు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు దళిత నాయకురాలుగండేటి నాగమణి. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనందపాల్కందుల క్రాంతికుమార్.గుమ్మడి పాదాలమ్మ. కోనాపు సాయి పందిరి ధర్మరాజుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహాలకి పూలదండలేసి నివాళులర్పించిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకొని టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు ఘటించారు, తాటిపర్తిలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ మరియు, యువతకు వాలీబాల్ కిట్స్, యువజన సంఘం పిఠాపురం ఉప్పాడ ఆటో సెంటర్ వారి నిర్వహించిన బ్లడ్ బ్యాంక్ లో కార్యక్రమంలో పాల్గొన్నారు. యు. కొత్తపల్లి మండలం కొమరగిరి, వాకతిప్ప, కొత్తపల్లి, ఎండపల్లి మరియు పిఠాపురం మండలం నవకంద్రవాడ, గోకువాడ, పిఠాపురం టౌన్ ఉప్పాడ సెంటర్లో గల ఆటో అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ సెంటర్ రథాలపేట, కత్తుల గూడెం, ఇంద్రనగర్ మరియు అగ్రహారం, గొల్లప్రోలు టౌన్ మరియు గొల్లప్రోలు మండలం తాడిపర్తి గ్రామలలో పాల్గొని, ఘనంగా కేకులు కట్ చేసి, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా అందరు కూడా పనిచేయవలసి అవసరం ఉందని, అందులో భాగంగానే ఆయన యొక్క జీవిత చరిత్ర రాబోయే తరాల అందరికీ తెలియాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిలో మ్యూజియం పెట్టబోతున్నారు, అంబేద్కర్ యొక్క జీవన విధానం, ఆయన పుట్టుక, ఆయన చదువు, రాజ్యాంగ ఏ విధంగా రచించారు ఇవన్నీ జ్ఞాపకాలు గుర్తుండే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో దళిత సోదరులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి ఉంగుటూరు



ఉంగుటూరు మండలం గోపీనాథ్ పట్నం కాలనీ నందు గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కరణం సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు మత్తే ప్రకాష్,ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి,ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ముందుగా కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి, తమ దేశభక్తి చాటారు, అనంతరం మత్తే ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకుని ప్రజల్లో అసమానత్వాన్ని తొలగించి ఉన్నతంగా ఎదగాలని,అది కేవలం విద్య ద్వారా మాత్రమే జరుగుతుందని,అంబేద్కర్ కూడా విద్యని అభ్యసించడం ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలు చేరుకున్నారని,వారి స్ఫూర్తితో మీరు కూడా మరింత స్థాయికి వెళ్లాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కామ్రేడ్ జార్జిరెడ్డిలకు నివాళులు.

ప్రజాభూమి బుట్టాయగూడెం.



.ప్రపంచ మేధావి,, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వజయంతి సందర్భంగా అదే విధంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) వ్యవస్థాపకుడు ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్ యు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు సోమవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,కామ్రేడ్ జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.భూషణం మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని,బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాగబద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు.జీనా హైతో మర్నా సీఖో,, కదం కదం పర్ లాడ్ నా సీఖో,, జీవించాలంటే మరణం గురించి నేర్చుకో,అడుగడున పోరాటం గురించి నేర్చుకో,అనే నినాదంతో ఉస్మానియా కేంద్రంగా వేలాది మంది విద్యార్థులను చైతన్య పరిచిన ఉస్మానియా నిప్పు కణం కామ్రేడ్ జార్జిరెడ్డి మృతి తీరనిలోటు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పి డి ఎస్ యు ఉపాధ్యక్షుడు బి.వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకల

ప్రజాభూమి,వేలేరుపాడు



డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వేలేరుపాడు ప్రధాన కూడలి లోని ఆటో స్టాండ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ ఇరువురు కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ వ్రాసి దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారని, ముఖ్యం అణగారిన వర్గాలకు ఉన్నత స్థాయి రాజ్యాంగా ద్వారా కల్పించారని కొనియాడారు, బీజేపీ మండల అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ వ్యక్తి కాదు అన్నీ కులాల శక్తి అని, ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం అంటే ఆ ఘనత అంబేద్కర్ దే అని అన్నారు, అణగారిన బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు, అంబేద్కర్ కి బీజేపీ ప్రభుత్వం భారత రత్న ఇచ్చి అత్యంత గౌరవంఇచ్చిందన్నారు, మరియు ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రధాన కార్యదర్శి సారె, బాబ్జి, మరియు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ల, శ్రీను, అంజి బాబు, ప్రసాద్ నాయుడు, రమేష్, ముత్తు, జనసేన ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు భాను ప్రకాష్, శివరామ్ ప్రసాద్, చంటి, సాయి, వెంకట్, వంశీ, వీరాస్వామి,శ్రీని వాస్, వెంకీ, రవీంద్ర రెడ్డి, ప్రవీణ్, పండు,మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే కుటుంబ సాధికార సారథి లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


ప్రజా భూమి జగ్గంపేట



టిడిపిలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండల కుటుంబ సాధికాక సారథుల నియామకలను నియమించేందుకు జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జ్?లుగా ఒక పురుషుడు, ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి చేరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని దీనికి అనుకూలంగా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇంచార్జ్?లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామని తెలిపారు. సాధికార సారథులుగా పురుషులతో సమానంగా మహిళలతూ సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చినబాబు, ముండ్రు ఎర్రబాబు, రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, వేములకొండ జోగారావు, పొట్రు కృష్ణ, వల్లెపు అన్నవరం, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పారుపాక గ్రామంలో అంగరంగ వైభవంగా తాడిపెద్దుఅచ్చు వేసే కార్యక్రమం

ప్రజాభూమి తుని



వైరా హెూటల్ యజమాని భూపతి రాజు హనుమంత వీర వెంకటరాజు శ్రీమతి కళ్యాణి నిర్వహణలో మరియు గ్రామ ప్రజల సహకారం తో శంకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ కార్యక్రమం అంగరంగ వైభవం గా తాడిపెద్దుఅచ్చు వేసే కార్యక్రమం జరిగింది గ్రామీణుల సంస్కృతిలో తాడిపెద్దు.జనమంతా సింహాద్రి అప్పన్న గా కొలుస్తుంటారు.ఇది పురాతనంగా వస్తున్న ఆచారం.గోసంతతి పెంపు, పండుగ పబ్బాల సమయాల్లో తాడిపెద్దే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.అసలు అచ్చంటే ఏమిటి.వృషభ కళ్యాణమే అచ్చు.మేలు జాతికి చెందిన వృషభాన్ని ఎంపిక చేసి ఓ శుభముహూర్తాన వృషభ కళ్యాణం విశేష పూజలతో శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. శంఖవరం మండలం పారుపాకగ్రామంలో వేదపండితుల మంత్రోచ్చారణాల నడుమ గోవృషోసర్జన ప్రక్రియ సాంప్రదాయ బద్ధంగా జరిగింది. అనంతరం భారీ అన్న సంబరాధన కార్యక్రమం నిర్వహించారు.

## జగ్గంపేట లో అంబేద్కర్కి నివాళులు అర్పించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట టౌన్ లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జూపూడి ప్రభాకర్ జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జ్యోతుల చంటిబాబు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుచూపు వలన భారతదేశంలో దళిత బడుగు బలహీన వర్గాల వారందరికీ సమాన హక్కులు లభించాయని అధికారంలో భాగస్వామ్యం అవకాశం దక్కిందని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముఖ్యంగా దళిత బలహీన వర్గాల వారు అర్థం చేసుకొని అధికారాన్ని కైవసం చేసుకున్న నాడే ఈ వర్గాలకు నిజమైన అభివృద్ధి సంక్షేమం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణ శేఖర్,పులి ప్రసాద్, మేడిబోయిన శ్రీను, అప్పలరాజు, రాజనాల శ్రీను, మారిశెట్టి భద్రం,సూరపు రెడ్డి నరేష్, కురుముల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు,గవర సుధాకర్, గంధం శ్రీనివాసు,కాయల మణికంఠ,ఇతరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో సోమవారం భారత రాజ్యాంగం నిర్మాత, బహుజనుల ఆశజ్యోతి రాజ్యాంగ రూపశిల్పి డా: బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా జెనరల్ సెక్రటరీ కండవల్లి. లోవరాజు మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గం లో రవణక్కపేట, నాగులాపల్లి, మాధవపురం, కాశీవారిపకాలు, రాధాలాపేట, పిఠాపురం టౌన్ లో చాలా ఘనంగా కార్యక్రమాలు జరిగాయిఅని, నేను పాల్గొనడం ఎంతో ఆనందం ఇచ్చింది అని అన్నారు. అంబేద్కర్ అంటే ఒక జాతి కి మాత్రమే వారసుడు కాదు అని అయన మన అందరికి హక్కుల కోసం పోరాటం చేసి ముఖ్యంగా ఆడవాళ్లకు ఓటు హక్కును చదువుకునే హక్కు ను కల్పించిన మహనీయుడు, మహా దాత డా. బి. ఆర్. అంబేద్కర్ అయన చేసిన సేవలను మనం ఎప్పటికి మర్చిపోకూడదు అని, ఆయనని మనం ఒక కులానికి, జాతికి పరిమితం చెయ్యకూడదు అని అన్నారు. కొంతమంది మతాన్మోధులు కుల సిచ్చు పెడ్తూ, అన్నదమ్ముల కలిసి వుండే మనల్ని విడకొడుతున్నారు అని అన్నారు. వాళ్ళని మనం తరిమి కొట్టాలని సరైన బుద్ది చెప్పాలని అన్నారు. ఇది కూడా కేవలం అయన చూపిన బాటలోనే మనం అడుగు వెయ్యాలని అన్నారు.

## జగ్గంపేట టవర్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**తన తల్లిదండ్రుల పేరిట టిడిపి సామాన్య కార్యకర్త కోలా శివ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక టవర్ కాలనీలో టిడిపి కి సామాన్య కార్యకర్త కోలా శివ తన తల్లిదండ్రులు కోల అప్పారావు అప్పలరాజు దంపతుల జ్ఞాపకార్థం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పి పేదవారికి కూడు గుడ్డ నీడ తో పాటు సంక్షేమ పథకాలుకు నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఈరోజు జగ్గంపేట టవర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తన తల్లిదండ్రుల పేరిట తమ అభిమాన నాయకుడు పేద ప్రజల పెన్నిధి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని నెహ్రూ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, రాయి సాయి, కొల్లు రామకృష్ణ టవర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాభూమి, వి.ఆర్.పురం



భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత మన పాలేట దైవం స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని వడ్డీగూడెం పంచాయతీ బీసీ కాలనీలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని కాలనీలోని ఎంఆర్పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో వేడుక ను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పుర ప్రముఖులు ఎమ్మార్పిఎస్ నాయకులు గ్రామస్తులు అందరి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం వి ఆర్.పురం బీసీ కాలనీ నందు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు ముఖ్యఅతిదులు హాజరై మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్లే నేడు మనం బడుగు బలహీన వర్గాలు మైనార్టీలు అందరూ అనుభవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరేష్ కుమార్, బోరా నరసింహారావు, పాయం రామారావు, బీరపు ప్రకాష్ రావు, ముత్యాల సిద్దు, ముత్యాల రమేష్, బొర్రా ఆది, రిటైర్డ్ టీచర్ మల్లికార్జున రావు, సర్ఫరాజ్, ఎమ్మార్పిఎస్ ఏ ఎస్ ఆర్ జిల్లా కన్వీనర్ మోదుగు వెంకన్నబాబు, ఎమ్మార్పిఎస్ మహిళ మండల అధ్యక్షురాలు ములకనపల్లి సరోజిని, బింగి విష్ణుమూర్తి, గద్దం సుధాకర్, మోదుగు నాగేశ్వరరావు, గద్దం కృపారావు, గద్దం ప్రవీణ్ పాల్గొన్నారు.

## గౌరీ నాయుడుకి యువ సాహితీ పురస్కారం

– ఘనంగా సన్మానించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రచయితల సంఘం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం యువ సాహితీవేత్త, రచయిత, విశ్లేషకుడు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్, పిఠాపురం పట్టణానికి చెందిన డాక్టర్ కిలారి గౌరీ నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో యువ సాహితీ పురస్కారం అందుకున్నారు. కోనసీమ రచయితల సంఘం మరియు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. సామాజిక సాంస్కృతిక చైతన్య సాహిత్యం అనే అంశంపై కవిత గానం చేశారు. అభ్యుదయ గీతాలను కూడా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. మాతృభాష, సంస్కృతి, సాహిత్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సాహిత్య సంస్థల ద్వారా సాహిత్య వ్యాప్తికి గౌరీ నాయుడు చేస్తున్న విశేష కృషి కి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే అనేక కార్యక్రమాలు విద్యాసంస్థల్లో నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సాహిత్య ,సంగీత, సాంస్కృతిక, పరిశోధన ,కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ ప్రతాప్, శ్రీశ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు సిహెచ్.లలిత, ఆంధ్రప్రదేశ్ తెలుగు అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహమూర్తి, కోనసీమ రచయితల సంఘం ప్రతినిధులు బి.వి.వి.సత్యనారాయణ, పార్థసారథి, రమావతి, తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక తనని సత్కరించడం జీవితంలో మరిచిపోలేని ఒక అపూర్వ సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు పేర్కొన్నారు. సాహిత్య రంగంలో కృషి చేయడానికి సహకరించిన సాహిత్య గురువులకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు . అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ మన దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించడంతోపాటు గొప్ప సంఘ సంస్కర్తగా కుల వివక్షత నిర్మూలన, సమానత్వ సాధన కోసం ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ గారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి వెంకటేశ్వరరావు, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ, ఆఫీస్ సిబ్బంది చంద్రమోహన్, అన్నపూర్ణమ్మ, రత్న సిరిలో, కుమార్ రాజాతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి
## ప్రధానోపాధ్యాయులు భీమరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



అంబేద్కర్ ఆశ సాధనాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసి భారత దేశ భవిష్యత్తుకు ఒక దిశ నిర్దేశం చేశారు. ఒక గొప్ప విద్యావేత్త మేధావి అనే పలు విధాలుగా కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయ సాధనాలను గ్రామస్థాయిలో విస్తరింప చేయాలి
## వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు

ప్రజా భూమి, కామవరపుకోట



అంబేద్కర్ ఆశయ సాధనాలను గ్రామస్థాయిలో విస్తరింపు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు. కామవరపుకోట మండలం సాగిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల్లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు మన చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్షతపై, అంటరాని తనంపై పోరాడిన ధీరోధాత్తుడు, భారత రాజ్యాంగ రూపుశిల్పి, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు , అభిమానులు, పార్టీలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.
## అఖిల భారత రైతు కూలీ సంఘం.


ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఈదురు గాలులు, వడగళ్ల వానలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక కామ్రేడ్ రాంనర్సయ్య భవన్లో సోమవారం విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూగత వారం రోజులుగా రాష్ట్రంలోనూ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనూ వడగళ్ళు, భారీ గాలులతో వర్షం పడటం వలన రైతుల తీవ్రంగా నష్టపోయారని సురేష్ అన్నారు. పంటలు చేతికొచ్చే సమయానికి వరి, మొక్కజొన్న, అరటి, మామిడి, జీడి మామిడి, పొగాకు, మిర్చి పంటలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ముఖ్యంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో భారీ గాలులతో కూడిన వడగళ్ల వాన వలన తీవ్రంగా నష్టపోయారని, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కుటుంబం మొత్తం శ్రమచేసి పంట చేతికి అందుతుందనగా రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. మిగిలిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి నష్టపోయిన రైతులకు గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, కోమరం నాగర్జున, తదితరులు పాల్గొన్నారు

# దళిత బహుజన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



దళిత, బహుజన వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నెల్లి బాలు అన్నారు. బుట్టాయగూడెం మండలం బుస రాజు పల్లి క్యాంప్ కార్యాలయం నందు సోమవారం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు మానికుల శ్రీను, మాటూరు ముసలయ్య, సుంకర వెంకటరావు, దెయ్యాల కృష్ణమోహన్, బొబ్బర ఎలీషా, తదితరులు పాల్గొన్నారు

# రూ. 60 వేల విలువైన మారుజాతి పుల్ల పట్టివేత.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గుట్టు చప్పుడు కాకుండా వాహనాలలో తరలిస్తున్న మారుజాతి పుల్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. మండలంలోని కన్నాపురం వద్ద సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటలసమయంలో గోకవరం నుండి కొయ్యలగూడెం వైపుగా మారుజాతి పుల్ల తరలిస్తున్న ఒక బడా దోస్త్ బొలెరో వాహనం,,తుని నుండి కొయ్యలగూడెం వైపుగా మారుజాతి పుల్ల తరలిస్తున్న 12 టైర్ లారీను పట్టుకున్నట్లు అటవీ శాఖ కన్నాపురం సెక్షన్ అధికారి .దినేష్ తెలిపారు. పట్టుకున్న మారుజాతి పుల్ల విలువ సుమారు 60000 రూపాయలు ఉంటుందని, పులతో సహా వాహనాలను అటవీ శాఖ రేంజర్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ఈ దాడిలో సిబ్బ%శీ%ది నవీన్, శ్రీకాంత్, మోషే, పాల్గొన్నట్లు చెప్పారు.

# అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం...ఎమ్మెల్యే బడేటి చంటి...

ప్రజాభుమి ప్రతినిధి,ఏలూరు



నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు స్థానిక మూడవ డివిజన్ నవాబుపేట కెనాల్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బడేటి చంటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,నగర కో ఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని,ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత కీర్తి శిఖరం అని పేర్కొన్నారు. పౌరుని నైతిక అభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహనీయుడు అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి,తేదేపా ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ మాట్లాడుతూ దేశానికి పరిపాలన ఏవిధంగా ఉండాలో రాజ్యాంగం ద్వారా తెలియజేస్తూ గొప్ప గ్రంధాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి 3వ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్,ఉక్కుల రూపేష్,దాలి త్రిమూర్తులు, వీరబత్తిన రత్తయ్య,వనిత, జాలా శివశంకర్, సరిపల్లి పెద్దిరాజు,బోన్ రవి,సరిపల్లి కిషోర్,బాబి, మాస్టర్,తోమాటి విక్రం,నక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం లో బడుగు బలహీన వర్గాలకు కల్పించిన హక్కు అంబేద్కర్

## వాడవాడలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి





రాజ్యాంగంలో కల్పించిన ప్రధాన హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిందని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండలం లోని జీలుగుమిల్లి, లక్ష్మీపురం గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి,కేక్ కటింగ్ కార్యక్రమం లో అనుచర గణముతో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవన్ ను ఆయన ప్రారంభించారు. జీలుగుమిల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి, జయంతి వేడుకలో పాల్గొన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ముందుగా ఈ జయంతిని ఇంత అద్భుతంగా నిర్వహించిన అంబేద్కర్ యూత్ కమిటీ జీలిమిల్లి వారికి, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్లాంటి మహానుభావుడి ఆదర్శాలు,వారు కృషి చేసినటువంటి పనులను ఈరోజు జ్ఞాపకం చేసుకోవడం చాలా అవసరం. నేడు నియోజకవర్గంలో నేను ఇంతటి స్థాయిలో ఉండడానికి కారణం ఆయనే, నియోజకవర్గం,మండలం అభివృద్ధిలో నా సాయి శక్తుల కృషి చేస్తాను. తదనంతరం జగదాంబ ఆటో ట్రాలీ యూనియన్ వారు నిర్వహించేటువంటి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మనుగు రవి, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ .ప్రసాద్ , బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మాజీ జెడ్పిటిసి బాసీ సిన రాజబాబు ,జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కందుల ప్రకాష్ మాస్టర్, సతీష్ , సిరి శెట్టి రాఘవులు, అరుణ్ కుమార్ ,అంబేద్కర్ యూత్ కమిటీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**"అంబేద్కర్ సాక్ష్యంగా హామీల వర్షం "**

లక్ష్మీపురం గ్రామంలో నూతన భవనం ఆయన ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ సర్పంచ్ సున్నం ఉషారాణి ఆధ్వర్యంలో బందెల మహేష్ తన సొంత గ్రామానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆదర్శంగా నిలుస్తారని శాసనసభ్యులు కొనియాడారు. బ్యాంక్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 36 మంది ఎమ్మెల్యేలు కాగలిగేరని, అందులో భాగంగా బాలరాజు శాసనసభ్యులు కాగలరని అది మనందరి అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. డేరింగ్ అండ్ డాషింగ్ తో సమస్య ఏదైనా పోరాటానికి ముందున్న శాసనసభ్యులు బాలరాజు అని అన్నారు. లక్ష్మీపురంలో నూతన వాటర్ ట్యాంకు, కాంపౌండ్ వాల్ స్థానిక తన వంతు సహకారం చేస్తానని శాసనసభ్యులు హామీ ఇచ్చారు. జీలుగుమిల్లి సెంటర్లో నూతనంగా ఏర్పాటు కానున్న రింగ్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో కావలసిన కమ్యూనిటీ హాల్పూర్తి చేస్తానన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానం చూపించినట్లైతే వెంటనే షెడ్డు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు - సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

**బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు మత్తే బాబి ఆధ్వర్యంలో మత్తే కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుక**

**ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ మదీనా భాష, ఉపాధ్యాయులు మత్తే ప్రకాష్,**

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



స్థానిక ఒకటో పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల విజయ దుర్గ గార్డెన్స్ నందు బహుజన సేన కోశాధికారి మత్తే కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఏలూరు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బహుజన సేన టీం సభ్యులకు అంబేద్కర్ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం సి.ఐ సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడని,ఆయన అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు, మరో ముఖ్య అతిథి ఉపాధ్యాయులు మత్తే ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని,అంబేద్కర్ పోరాటం ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు, పేద ప్రజలకు కోసమేనని, ఆయన ద్వారా ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని అన్నారు, విశిష్ట అతిథి సబ్ ఇన్స్పెక్టర్ మదీనా భాష పాల్గొని మాట్లాడుతూ భారతదేశ పీడిత ప్రజలకు హక్కులు కల్పించడమే కాకుండా స్త్రీలకు హక్కులు కల్పించిన మహనీయుడని, రాజ్యాంగ నిర్మాత అని ఈరోజు బహుజన సేన మత్తే బాబి ఆధ్వర్యంలో 124వ జయంతి కార్యక్రమం చేయడం సంఘ సభ్యులకు తన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన ఏలూరు జిల్లా అధ్యక్షులు మావూరి పరమేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జా రవికుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అంబటి సీతారాం,జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్,నాయకులు ఊదరకొండ కుమార రాజా,శుభాకర్,మురళి,ప్రసాద్,రాగోలు రామారావు,బోడా కిరణ్కుమార్, రమణ, నాయుడు, డోలా శాంతి,కొలికిపాము ప్రశాంతి,తదితరులు పాల్గొన్నారు.

# హైందవులు రామాలయాలను సందర్శించాలి: శివాలయంలో శ్రీరామ యజ్ఞత కార్యక్రమం

## శ్రీ శ్రీ శ్రీ సదానంద స్వామీజీ

ప్రజాభూమి, కామవరపుకోట





హిందువులు ప్రతి ఒక్కరు రామాలయాలను సందర్శించాలని శ్రీశ్రీశ్రీ సదానంద స్వామీజీ అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ గంగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు హైందవి వారి ఆధ్వర్యంలో శ్రీరామ జతయజ్ఞం నిర్వహించారు. ఉదయం గోపూజ పూర్ణహుతి స్వాముజీ ప్రసంగం ప్రసాద వితరణ జరిగాయి. సోమవారం కావడంతో శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు కూడా జరిగాయి. ఎంతోమంది భక్తులు శ్రీరామ జప యజ్ఞం కి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సదానంద స్వామీజీ షణ్ముఖ పీఠం కొంతమూరు ఆయన మాట్లాడుతూ దేశ ధర్మములు దేవాలయాల రక్షణ కోసం సంకల్పించే ఈ యజ్ఞంలో మనందరం పాల్గొని మన గడ్డమీద ధర్మానికి ప్రతిరూపమైనటువంటి శ్రీరామచంద్ర వారిని ప్రతిష్టించుకోవడానికి 200 సంవత్సరాలు పైగా పట్టింది మనం చదువుకున్న చరిత్ర మన ఆనవాళ్లే కనబడడం లేదు రాబోయే కాలంలో మన మనుగడకై ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది అన్నారు. అనడంలో అతిశయోక్తి లేదు కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా మేల్కొని మన సంస్కృతి సాంప్రదాయాలను మన ఆలయ వ్యవస్థ గొప్పతనాన్ని ముందు తరానికి అందించేలా ప్రతి ఒక్కరు కూడా ధర్మరక్షకులు ధర్మ బోధకులుగా మారాలి మన ముందు జరిగే ప్రతి తప్పును ఎత్తిచూపాలి మరియు పోరాడాలి దీనికి బలమైన ఆలోచన విధానం నాయకత్వం పటిమ కావాలి అందుకే శ్రీ షణ్ముఖ పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ సస్కానంద స్వామీజీ వారు నడుం కట్టారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం కి శ్రీరాముడి భక్తుడు స్త్రీలు పురుషులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శ్రీరామ జప యజ్ఞం నిర్వహించిన వారు అత్తిలి వెంకటేశ్వరరావు,వంగపల్లి శ్రీనివాసరావు, చక్కని భాస్కరరావు భక్తులు దూత బాలాజీ మేక వసంతరావు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు.

# వాడవాడల అంబేద్కర్ కు ఘన నివాళులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వాడవాడలా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పోలవరం, పట్టిసీమ గ్రామాలలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు పూలమాల వేయడం అదృష్టంగా భావించాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, రాజ్యాంగం సృష్టికర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకట్ నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మునకాని రాంబాబు, పంచాయతీ సర్పంచ్ సభవరపు శ్రీరామ్ మూర్తి, జల్లేపల్లి జితేంద్ర, తెలంచెట్టు నాగేశ్వరరావు, కర్రీ సుబ్రహ్మణ్యం, పంజటి పోసి రావు, కోడి గోపాలకృష్ణ, కోడి పోసిరావు, దాకే ఆనందు, అక్క బత్తుల సామేలు, నునకాని ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రగడపల్లి పంచాయతీ ప్రగడపల్లిలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం పరిశీలకు అనపర్తి వెంకటనారాయణ, సర్పంచ్ కలుమ్ బాపురాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవం

### ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ అధినేత దాసరి వీర వెంకట సత్యనారాయణ సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ, జయంతి సందర్భంగా ఏలేశ్వరం ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ అధినేత దాసరి వీర వెంకట సత్యనారాయణ ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించి సత్కరించడం జరిగినది దాసరి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క సేవలను ఆయన గొప్పతనాన్ని మన రాజ్యాంగం యొక్క విలువలు కోసం ఆయన పడ్డ తపన గురించి సమాజంలో అన్ని కుల మత వర్గాలకు ఫలాలు అందేటట్టుగా ఆయన రాజ్యాంగాన్ని నిర్మించారని తెలియజేస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని దైవ గ్రంథం వలె స్వీకరించి ప్రతి ఒక్కరూ అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని సూచించారు

# శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి కిర్లంపూడి



మండల కేంద్రమైన కిర్లంపూడిలో పీలా అప్పారావు మాస్టర్ పర్యవేక్షణలో శ్రీ సాయి హాస్పిటల్స్ అండ్ ల్యాబ్ అధినేత డాక్టర్ ఆళ్ల యశ్వంత్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కిర్లంపూడి, జగపతి నగరం,చిల్లంగి గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్ చేసి సుమారు 200 మందికి పైగా రోగులకి ఉచిత మందులు పంపిణీ చేశారు.బిపి,షుగర్,థైరాయిడ్ వంటి అన్ని రకాల రక్త పరీక్షలు,ఎక్సరే,స్కానింగ్ వంటి అత్యాధునిక వైద్య సేవలు 50 శాతం రాయితీతో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆళ్ల యశ్వంత్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అతి తక్కువ ధరలకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో దివిలి, కిర్లంపూడి,మామిడాడ,రాచపల్లి గ్రామాల్లో అన్ని రకాల ఆధునిక సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో తెచ్చామని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

### మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు గొడుగు నల్లబ్బాయ్ ఆధ్వర్యంలో

# ఎర్రవరంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం రూరల్ మండలం యర్రవరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి. సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి ప్రోగ్రాం ఇన్చార్జి ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షుడు గొడుగు నల్లబ్బాయి సారధ్యంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి.వెంకట్రావు యర్రవరం దళితవాడలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ భీమ్ రామ్ జి అంబేద్కర్ కి పూలమాలలు వేసి స్వీట్లు పంచి వారి యొక్క జయంతి కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణం గా చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జై భీమ్ సభ్యులు బండారు సూర్యనారాయణ బిరుసు.నాగేశ్వరరావు ఎర్రమిల్లి గంగారావు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మానవసేవ మాధవ సేవ సహా హృదయంతో చాటుకున్న గుడ్ ఫ్రెండ్స్ చారిటీ

### నిరుపేద కుటుంబాల ఆదుకోవడంలో మేక సూరి ప్రకాష్ ముందుంటారు.



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం జగ్గయ్య చెరువులో నివాసం ఉంటున్న కేస బోయిన నవీన అనే అమ్మాయి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు 7 ఆపరేషన్లు జరిగి అటు ఆరోగ్య పరంగా ఇటు ఆర్థిక పరంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న గుడ్ ఫ్రెండ్స్ చారిటీ టీం సభ్యులు మేక సూరి ప్రకాష్ కి విషయం తెలియడంతో చిన్నతనం నుంచి పేదరికంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునే వ్యక్తి మనసున్న వ్యక్తి ప్రకాష్ తెలియనోళ్లంటే ఎవరూ లేరు .ఈరోజు వారి గుడ్ ఫ్రెండ్స్ చారిటీ ద్వారా సేకరించిన 50 వేల రూపాయల నగదు అలాగే రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించి తమ మానవసేవే మాధవసేవ అనే నినాదాన్ని చాటుకున్నారు. నవీన పరిస్థితిని చూసి గుడ్ ఫాన్స్ టీం సభ్యులు చెలించిపోయారు ఆమెకు తదుపరి ఆపరేషన్ జరిగే సమయంలో తామంతా అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు కొండంత ధైర్యాన్ని చెప్పారు.అలాగే కత్తిలగూడెం గొల్లపేటలో మొల్లి వీరబాబు అకాల మరణం చెందడంతో వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి భార్య పిల్లలకి రెండు నెలలకి సరిపడగా నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సాయం గుడ్ ఫ్రెండ్స్ చారిటీ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్ ఫ్రెండ్స్ చారిటీ సభ్యులతో పాటు మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు , సభ్యులు కొండెపూడి శంకర్రావు ,పదో వార్డ్ కౌన్సిలర్ .అల్లవరపు నగేష్, 15వ వార్డ్ కౌన్సిలర్రాయుడు శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రూప్ ఫ్రెండ్స్ చారిటీ సభ్యులు మేక సూరి ప్రకాష్ పి.నాగచక్రం. ఆదిలక్ష్మి. కే. సుమ . మాధురి .కే అంజలి రెడ్డి కళ్యాణ్ బి సురేష్ .సాగంటి వీరబాబు. ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ సాధన కోసం యువత నడుంమిగించాలి.

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**
**పకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక గొల్లలమెట్ట లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మన భారతదేశపు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా " ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం" అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయబాబు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.అంబేద్కర్ చేసిన సేవలను ,ఆయన మేధస్సును, ఆయన డిగ్రీలను ఈరోజు నడుస్తున్న సమాజానికి ఆయన రాసిన రాజ్యాంగం ఎంత ఆదర్శప్రాయంగా ఉన్నదో వివరణ ఇచ్చి ప్రజలకు అర్థమయ్యే విధంగా బోధించారు. నేటి యువత వ్యసనాలకు లోను కాకూడదని ఆయన హితావు పలికారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి యువత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు సభ్యులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగంపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ ఘనంగా జయంతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ యార్లగడ్డ రాజా చంద్రలేఖ చౌదరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు తెలుగు యువత మండల అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు పాల్గొని ప్రసంగించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ్యానికి కాక ప్రపంచ మేధావులు ఆయనే మొదటి స్థానాన్ని పొందారన్నారు భవిష్యత్ ప్రణాళిక కోసం భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానానికి తీసుకు వెళ్లేందుకు లిఖితపూర్వకమైన రాజ్యాంగాన్ని రచించే కార్యకర్తలలో ముఖ్యుడన్నారు ఆయన ప్రపంచ మేధావిగా పేరుగాంచారని ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. ఆయన 134వ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టమని వారికి సందర్భంగా వ్యాఖ్యానించారు. సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ రాజా చౌదరి మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరిగా నిలపడకపోతే నేడు సమాజంలో అస్పృశ్యత అంటరానితనం ఇంకా కొనసాగేదని అన్నారు. ఆయన అంటరానితనానికి సమాజంలో నిలవరించడానికి రాజ్యాంగంలో ఆయా అంశాలను పొందుపరచకపోతే బ్రిటిష్ వారు దేశాన్ని విడిచిన అంటరానితనం దొరలకు ఇంకా కొనసాగి బానిసత్వంలో బ్రతికే వారిని నేడు సమాజంలో అందరూ సమానంగా జీవిస్తున్నామంటే ఆయన పెట్టిన భిక్ష అని ఆమె అన్నారు. ఈ ఉత్సవాల్లో లింగంపర్తి గ్రామ సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ రాజా చౌదరి మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు తెలుగు యువత మండల అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు మరియు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ ఏళ్ల జగదీష్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాన్ని ప్రతిపాడు నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయినా ప్రత్తిపాడు లో సోమవారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు గ్రామంలో అంబేద్కర్ కళా మందిర్, జై భీమ్ యూత్, అంబేద్కర్ పార్క్ ఏరియా ఉషోదయ యూత్ ఎమ్మి పేట యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు ముందుగా నాయకులంతా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు , ప్రత్తిపాడు నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ళ జగదీష్ అనంతరం కేక్ కట్ చేసి, ఆయన చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం ఆర్మీ కోఆర్డినేటర్ ఇళ్ల జగదీష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనారోగ్యం కారంగా ఆమె ఇంటి నుండి బయటకు రాలేని సందర్భంగా ఆమె స్వగృహంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు ముందుండాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా అంబేద్కర్ ప్రపంచంలో ఉన్న మేధావుల్లో ప్రధానంగా ఎలాగ వెలుగుందాడో ఆ విధంగా తాము కూడా ప్రపంచ వ్యాప్తి ఖ్యాతిని సాధించాలని పట్టుదలతో విద్యాభ్యాసం చేయాలని ఆమె అభిప్రాయపడ్డారు నేటి విద్యార్థినీ విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం లోని భవిష్యత్ కార్యక్రమాల గురించి ఏ విధంగా ఆలోచన చేశారో ఆయన చరిత్రను చదివి ఆ విధంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు నేటి సమాజంలో అంటరానితనం అసురుశ్యత వంటి ముఖ్యమైన వాటిలో అప్పటి రోజుల్లో విపరీతంగా ఉండేవని వాటిని రూపుమాపి అందరిలో ప్రవహించే రక్తం ఒకటేనని నిరూపించే విధంగా రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉండకపోతే నేటి సమాజంలో బ్రిటిష్ వారు ఏ విధంగా భారతీయులను అణగదొక్కారో ఆ విధంగానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను మరో సామాజిక వర్గానికి చెందిన వారిని మరింత కిందకు తొక్కే వారిని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా అంబేద్కర్ ఆశయ సాధన కోసం విద్యార్థులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంబంధించిన ప్రజలు స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సత్య ప్రభ పిలుపునిచ్చారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**చిత్రపటానికి పూలదండ్ల అలంకరణ చేసిన కౌన్సిలర్లు రాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 15వ వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎక్స్ అఫీషియల్ మెంబర్స్ అయినా క్రొండేపూడి శంకర్రావు మరియు అల్లవరపు నగేష్ విచ్చేశారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల జిహెచ్ఎం రామ కృష్ణ వ్యవహరించారు మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాల అలంకరణ చేయగా విద్యార్థులు జై భీమ్ నినాదాలతో పాఠశాల మార్మోగిపోయింది. హెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలకమైన పాత్ర పోషించారని ఆయన కృషి కొనియాడారు. అనంతరం రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క కనీసం అవసరాన్ని హక్కుగా నిర్వహించి, పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారని అన్నారు. తదుపరి.పదో వార్డ్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి ఫలితంగానే అందరికీ సమానంగా చదువుకునే అవకాశం వచ్చిందని కోట్లాదిమంది శూద్రులు ఈ రోజు ఉన్నతమైన స్థానంలో స్థిరపడ్డారని దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కొండేపూడి శంకరా మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తి దేశానికి ఒక శక్తి అని అన్ని రంగాలలో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన అన్నారు . అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ రాగం పాదాలు మాట్లాడుతూ అసమానతలున్న భారతదేశ సమాజము లో సమ సమాజ స్థాపన కోసం రాజీలేని పోరాటంచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వై రామారావు మరియు బి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో రామారావు వందన సమర్పణ చేయగా జన గణ మనతో కార్యక్రమాలు ముగిసినది.

# రాష్ట్రస్థాయి వేదిక అవార్డు అందుకున్న 16 మంది వి వి ఎస్ స్కూల్ విద్యార్థులు విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి ఒలివల్ అబాకస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పరీక్షల్లో లెవెల్ 1,2,3 లలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో అద్భుత విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కాకినాడ ఫ్యాబిన్ కన్వెన్షన్ బి హబ్ లో రాష్ట్ర స్థాయి అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు స్టేట్ లీగల్ అడ్వకేట్ విజయ్ , ప్రముఖ గైనకాలజిస్ట్డా సుష్మా చేతుల మీదుగా కాకినాడ జిల్లా పిఠాపుర నియోజకవర్గం యు కొత్తపల్లి వివిఎస్ విద్యాసంస్థల 16 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. అలాగే రాష్ట్రస్థాయి బెస్ట్ అబాకస్ , వేదిక్ మాథ్స్ టీచర్ అవార్డ్స్ గెడ్డం మంగ లక్ష్మి , సుగుణా కుమారి అందుకోగా.. స్టేట్ లెవెల్ బెస్ట్ స్కూల్ అవార్డు వివిఎస్ స్కూల్ తరపున ప్రిన్సిపల్ ధనలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా వివిఎస్ స్కూల్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ అబాకస్ , వేదిక్ మాథ్స్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో పరీక్షల్లో లలో రాష్ట్రస్థాయి అవార్డులు తమ విద్యార్థిని విద్యార్థులకు రావడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే వివిధ సాంస్కృతిక కళారూపాలతో పాటు అనేక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో పిల్లలు మంచి ప్రతిభ కనబరిచే విధంగా అన్ని రంగాలలో బోధన నిర్వహిస్తున్న తమ వీవీఎస్ స్కూల్ టీచర్స్ కి అలాగే ఒత్తిడి లేని విద్యతో తో పాటు అన్ని రంగాలలో విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించేలా విద్యాసంస్థను నిర్వహిస్తున్న తమ కరస్పాండెంట్ అన్నిశెట్టి కృష్ణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు ,టీచర్స్ ఒలీవల్ అబాకస్ అకాడమీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ఘనంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు... అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న కంబాల

ప్రజాభూమి గోకవరం :



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం గోకవరం గ్రామంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ జయంతి వేడుకల్లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావు స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి, అలాగే బంగాలిపేటలోని అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలతో ఘన నివాళులర్పించారు, అనంతరం దేవిచౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి, అలాగే వీర్లంకపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా నిలిచారన్నారు. అంబేద్కర్ కి భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అన్నారు. .. అంబేద్కర్ ఆశయ సాధనల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకట్ రెడ్డి, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, నాగ రమేష్, వీరాంజలి క్రీ బండి వెంకటేశ్వరరావు, పసల గణేష్, మందపాటి సతీష్, వరసాల రవి, కేబుల్ రాజు, హర్ష, చందు, గ్రామ పెద్దలు, దళితులు, మహిళలు యువత, పాల్గొన్నారు..

## జగన్నాథగిరి వద్ద రోడ్డు ప్రమాదం. టిప్పర్ చెట్టుకు డీకొని డ్రైవర్ మృతి.



ప్రజాభూమి, కాజులూరు.

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక లోడుతో వెళ్తున్న ఒక టిప్పర్ చెట్టుకు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది .ఈప్రమాదంలో డ్రైవరు అక్కడికక్కడే మృతిచెందగా క్లియర్ గాయాలుపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికులు , గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజులూరు మండలం జగన్నాథగిరిలో కాకినాడ –కోటిపల్లి ప్రధాన రహదారిలో కోరంగి కెనాల్ వద్ద సోమవారం ఉదయం నాలుగున్నర సమయంలో కోటిపల్లి నుండి ఇసుకలోడుతో వస్తున్న ఒక టాటా టిప్పర్ జగన్నాథగిరి వచ్చేసరికి అదుపుతప్పి చెట్టును ఢీకొంది. దీంతో చెట్టు వేళ్ళతో సహా పడిపోవడంతో టిప్పర్ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన రావుల శ్రీనివాసరావు (52) డ్రైవర్ కం ఓనర్ అక్కడికక్కడ మృతి చెందారు. అదే విధంగా రామచంద్రపుర మండల వేగా మాయమ్మ పేటకు చెందిన పల్లి శ్రీనివాస్ తీవ్రగాయాల పాలై ప్రాణాలతో బయటపడ్డాడు దీంతో శ్రీనివాసు కాకినాడలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన వెంటనే గొల్లపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుని హూటాహూటీన హాస్పిటల్ కి చేర్చారు .మృతి చెందిన శ్రీనివాసరావు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్కి తరలించారు కేసును గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమ సమానత్వం కోసం పోరాడిన మహానీయుడు అంబేద్కర్. కార్మిక శాఖ మంత్రి సుభాష్.




ప్రజాభూమి,రామచంద్రపురం.

కులతత్వం, అంటరానితనాన్ని పారద్రోలి సమానత్వం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణ పరిధిలోని ఎస్బిఐ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశంలో కులతత్వాన్ని అంటరానితనాన్ని ప్రారద్రోలడానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ధనికులు, విద్యావంతులే కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన రాజ్యాంగంలో పొందుపరిచారని ఈసంధర్భంగా గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ఉన్నత పదవులు, ఉన్నత ఉద్యోగాల్లో ఉండడానికి కారణం ఆయన ప్రసాదించిన రిజర్వేషన్లే అన్నారు. హిందూ కోడ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆస్తులలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని పోరాడాలని గుర్తు చేశారు. భౌతికంగా అంబేద్కర్ ప్రజల మధ్య లేకపోయినప్పటికీ ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా మన మధ్యలోనే ఎల్లప్పటికీ ఉంటారన్నారు. అంటరానితనం మీద పోరాడిన అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్, పూలే వంటి మహనీయులు పుట్టిన ఏప్రిల్ మాసం ఎంతో ప్రాముఖ్యమైనదని మంత్రి తెలిపారు. అనంతరం ఆయన రామచంద్రపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి మన జీవన విధానానికి అంబేద్కర్ రాజ్యాంగమే సర్వోన్నతం. రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్.

ప్రజాభూమి, రామచంద్రపురం




నేటి మన జీవన విధానానికి అంబేద్కర్ రచించిన సర్వోత్కృష్టమైన రాజ్యాంగమే బాసటగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అనేక అంశాలపై సర్పంచ్ అద్యక్షతన చట్టబద్ధ గ్రామ సభా సమావేశం నిర్వంచారు.పిల్లి సుభాష్ చంద్ర బోస్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ రూప కల్పనలోని విశేషాలను వివరించారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును ఈసందర్భంగా అభినందించారు.గోదావరి కవి డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అంబేద్కర్ జీవితంలో అనుభవించిన ఏ దుస్థితికి భారతీయ పౌరుడు లోను కాకూడదననే ఒకే ఒక్క దృఢ సంకల్పం ఆయన చేత రాజ్యాంగానికి అంకురార్పణ చేయించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్, గ్రామ రెవిన్యూ అధికారి నరహరశెట్టి సత్తిబాబు,ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు, దళిత నాయకులు,హసన్ బాద జై భీమ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,సచివాలయం, అంగన్వాడి, రెవిన్యూ,డ్వాక్రా సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఈ దేశానికే భావజాలం: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం,



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు ఈ దేశానికే ఒక భావజాలమని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం నందు గోదావరి భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఇతర అధికారులతో కలిసి అంబేద్కర్ , మహాత్మా గాంధీ విగ్రహాలకు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోదావరి భవన్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. అంబేద్కర్ శక్తివంతులకు వ్యతిరేకంగా ధైర్యంగా స్వరం వినిపించిన సంఘసంస్కర్త అన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత, ఆలోచన లేకుండా ఎవరిని అనుసరించకుండా ఆలోచించి పరిశీలించి సత్యాన్ని తెలుసుకొని నిర్ణయం తీసుకోవడం అంబేద్కర్ జీవితం నుంచి నేర్చుకోవాలన్నారు. దేశంలో ఎలక్షన్లు ఎలా నిర్వహించాలి..? న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు దేశానికి ఎలా మేలు చేయగలవు అనే అంశాలలో విస్తృతంగా పరిశోధనలు చేసి రాజ్యాంగంలో రూపొందించడానికి మార్గదర్శకత్వం వహించారన్నారు. ఆయన చూపిన సమానత్వం, విద్య, స్వీయ గౌరవ మార్గం ఈరోజు ప్రతి భారతీయుడు జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్ల మూలంగా సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించడం జరిగి కోట్లాదిమంది జీవితాలలో వెలుగును నింపగలిగా మన్నారు. అంబేద్కర్ ఒక జాతికి మాత్రమే నాయకుడు కాదని.. జాతీయ నాయకుడని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ..అంబేద్కర్ జీవితం ఒక వ్యక్తిగత గాథ మాత్రమే కాదని కోట్లాదిమంది శోషితుల ఆశ, నమ్మకం, మార్గదర్శనమని ..అణగారిన వర్గాల పక్షాన నిలుచున్న మహోన్నతమైన వ్యక్తిని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. దేశ పార్లమెంటులో మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్ ను ప్రవేశపెట్టారన్నారు. హిందూ కోడ్ బిల్ ద్వారా వివాహ, వారసత్వం, స్వతంత్ర జీవన హక్కుల్లో సమానత్వాన్ని చట్టబద్ధం చేయడంలో ఆయన చూపిన మార్గం ఈనాటికి ప్రాధాన్యత కోల్పోలేదు అన్నారు. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యధికంగా చదువుకున్న భారతీయుల్లో ఒకరని.. కొలంబియా యూనివర్సిటీ లో పీహెచ్డీ చేసారని గుర్తు చేశారు. విద్యే శక్తి, విద్యే విముక్తి అనే ఆయన చెప్పిన మాటలు యువతకు మార్గదర్శకం కావాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బివిఎన్ఎల్ రాజకుమారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జ్యోతిలక్ష్మి దేవి, జంగా బాబురావు, భీమ్రావు, దగ్గుపట్ల రవిబాబు, దళిత సంఘాల నాయకులు, జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ టాపర్ కి మంత్రి సుభాష్ ప్రోత్సాహం .అభినందనలు , ఆశీస్సులు

ప్రజాభూమి,రామచంద్రపురం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల అన్నిట్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన చల్లా వెంకటేష్ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి 1000 మార్కులకు 982 మార్కులు సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దీంతో కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన చల్లా వెంకటేష్ కు రూ.10 వేలు ఆర్థిక సహాయంతో పాటు, ఖరీదైన వాచ్ బహుమతిగా అందజేసి ప్రోత్సహించారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి సౌకర్యాలు కూటమి ప్రభుత్వం సమకూర్చిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆశీస్సులు అందజేశారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో మంత్రి సుభాష్ తీసుకుంటున్న చొరవను కూటమి నాయకులు, ప్రజలు ఈసందర్భంగా కొనిఆడుతున్నారు.

## మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర చైర్మన్ గా: డా చప్పిడి .

ప్రజాభూమి, కాజులూరు.



మోడరన్ పెంటాతలాన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం విజయవాడలోని ట్రీబో ఎంపైర్ హోటల్ నందు రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికలు డాక్టర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏకగ్రీవంగా జరిగాయి .రాష్ట్ర చైర్మన్ గా డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ వెలగపూడి ఉజ్వల్( విజయవాడ) కార్యదర్శిగా డాక్టర్ మోనికా కోశాధికారిగా శ్రీమతి డింపుల్ కృష్ణ ( విజయవాడ) ఉపాధ్యక్షులుగా మనోహర్ రెడ్డి (అనంతపురం ) సంయుక్త కార్యదర్శిగా బి ఎన్ వి ప్రసాద్ (కాకినాడ )కార్యనిర్వాహక కార్యదర్శిగా కె కృష్ణ (చిత్తూరు ) కార్యవర్గ సభ్యులుగా హాజీరా బేగం (ప్రకాశం )సూర్యనారాయణ (ఏలూరు )ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు విద్యా, ఐటీ శాఖామాత్యులు లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రోత్సాహకాలు ఇచ్చి అభివృద్ధిలో తీసుకు వెళుతున్నట్టు ఆ విధంగానే మేము నిర్వహించే ఈ మోడరన్ పెంట తలాన్ క్రీడను మరింత ముందుకు తీసుకెళ్లి విస్తృత పరచాలని అనుకుంటున్నట్టు తెలియజేశారు అలాగే వచ్చే2026 సంవత్సరం జనవరి నెలలో మేఘాలయలో జరిగే నేషనల్ గేమ్స్ లో మన రాష్ట్రం నుంచి పెంటాతలాన్ క్రీడ తరపున మంచి మెడల్స్ సాధించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు నూతన అధ్యక్షులు ఉజ్వల్ మాట్లాడుతూ ఈ క్రీడకు సంబంధించి సాధ్యసాధ్యాలు అలాగే ఎక్విప్మెంట్స్ మిగిలినవన్నీ కూడా ఆలోచించి మంచిగా పిల్లలకు ఉపయోగపడే దిశగా క్రీడను అభివృద్ధి చేస్తామని తెలియజేశారు అలాగే కోశాధికారిగా ఎన్నుకోకాబడిన డింపుల్ కృష్ణ మాట్లాడుతూ తను మంచి స్విమ్మర్ నని ఈ గేమును మంచిగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో ఈ క్రీడను ముందుకు తీసుకెళ్తామని మంచి క్రీడాకారులను పరిచయం చేయాలని కోరారు .కార్యక్రమంలో అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు సాంబశివరావు గుంటూరు కి చెందిన స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు శివాజీ క్రీడా సర్టిఫైడ్ కోచ్ కట్టాజగన్ రాజేంద్ర పద్మావతి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## అందరివాడుడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి తాడితోట ఎస్ టి ఎస్ సి ఓ బి సి ల సంక్షేమ సంఘం, తాడితోట, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభను ఉద్దేశించి సీనియర్ న్యాయవాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ దేశంలో ఉన్న ప్రతి మతానికి మత గ్రంధం ఉంటుందని కానీ భారతదేశ ప్రజలందరికీ ఒకే గ్రంధం ఉంటుందని అదే భారత రాజ్యాంగం అని పేర్కొన్నారు. ఆ రాజ్యాంగం రూపకల్పనకు శిల్పిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తాను అనుభవించిన వివక్షతను వేధింపులను అనుభవంగా తీసుకొని అతి పెద్ద రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. రాజ్యాంగంలో అంటరానితనం నిర్మూలనకు, విద్యాహక్కును, బాలల హక్కులను బాలల హక్కులను, మహిళా హక్కులను, ప్రజల ప్రాథమిక హక్కులను, మత స్వేచ్ఛను, భావవ్యక్తీకరణ స్వేచ్ఛను, మానవ హక్కుల తో పాటు ప్రభుత్వ పాలనకు సంబంధించిన అనేక అంశాలు పొందుపరిచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఏ విధంగా కొనసాగాలో రూపకల్పన చేసిన రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ కు జయంతికి వర్ధంతికి దండలు వేయటం కాదని ఆయన ఆశయాలను, ఆయన భావాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి ఆచరించడానికి ప్రయత్నించిన వారే నిజమైన వారసులని, అంతేకాకుండా ఆయన లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళటమే ఆయనకి మనం అర్పించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## డా అంబేద్కర్ కి నిజమైన వారసుడు జగన్ ప్రతి వాడలో కార్యకర్తలు ప్రచారం చేయాలి

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ భరత్ పిలుపు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి, రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషిచేయాలని మాజీ ఎంపీ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వి.ఎల్.పురం, మార్గాని ఎస్టేట్స్ లో వేడుకలు జరిగాయి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐదు సంవత్సరాల్లో డా అంబేద్కర్ ఆశయాలతో పేద బడుగు బలహీన వర్గాలను పైకి తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టారనిన్నారు. డా అంబేద్కర్ కి నిజమైన వారసుడు పేదల అభ్యున్నతికోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన జగన్ మోహన్ రెడ్డి అని హర్షధ్వానాల మధ్య మాజీ ఎంపీ భరత్ అన్నారు. ఇదే విషయాన్ని ప్రతి వాడలో కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. పార్టీ నాయకులు నక్కా శ్రీనగేష్, దాసి వెంకట్రావు, తిరగాటి దుర్గ, మర్తి నాగేశ్వరరావు, మార్తి లక్ష్మి, కతం రజినీకాంత్, మజ్జి



అప్పారావు, బిల్డర్ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మోరంపూడి సెంటర్, లాలా చెరువు సెంటర్, క్వారీ మార్కెట్ సెంటర్, కంబాలచెరువు, . కోటిలింగాల పేట సెంటర్, గోకవరం బస్టాండ్ సెంటర్, రామదాసు పేట, టీవీ టవర్ రోడ్డు ప్రాంతాల్లో జరిగిన డా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.సమసమాజ స్థాపన డా అంబేద్కర్ ఆశయం గోకవరం బస్టాండ్ సెంటర్ లోని డా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా అంబేద్కర్ ఇదే ప్రాంతానికి తన పర్యటనలో భాగంగా రావడం చారిత్రక ఘట్టంగా పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి, అందరికీ సమాన హక్కులు అందించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం డా అంబేద్కర్ విగ్రహాన్ని భారీ సైజులో విజయవాడలో ఏర్పాటుచేశారని, దాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా క్వారీ సెంటర్ లో పార్లమెంట్ భవనాన్ని తలపించేలా నమూనా నిర్మాణం చేసి, డా అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించామని భరత్ గుర్తుచేశారు. నా జీవితంలో మరువలేని ఘటనగా ఆయన పేర్కొన్నారు. అదే తరహాలో గోకవరం బస్టాండ్ సెంటర్ లో పెట్టాలని ఆకాంక్షించానని ఆయన గుర్తుచేసారు. మళ్ళీ అలాంటి సేవ చేసే అవకాశం కలగాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన పూలే విగ్రహాన్ని కూడా గోదావరి గట్టు దగ్గర మన పెద్దలు ఏర్పాటుచేశారని ఆయన గుర్తుచేసారు. అదే స్ఫూర్తితో పూలే భవన నిర్మాణానికి సంకల్పం చేసి, నిర్మాణం మొదలుపెట్టామని ఆయన గుర్తుచేశారు.

## కాజులూరు బిజెపి శ్రేణులు అంబేద్కర్ ఘననివాళులు.

ప్రజాభూమి, కాజులూరు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, బిజెపి రాష్ట్ర జిల్లా నేతల పిలుపుమేరకు కాజులూరు మండల బిజెపి శ్రేణులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాననీయ, విద్యాప్రదాత, కార్మికులు పాలిట దైవం, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా జరిగాయి, భారతీయ జనతా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుణ్యమంతుల శివాజీ, విరివిగా పాల్గొన్నారు, ముందుగా ఆ మహనీయుని శిలావిగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, భారతదేశం ఇంత నిష్టగా ఈరోజు ప్రపంచవ్యాప్త విశ్వ గురువుగా ఎదుగుతుందంటే, కారణం దానికి పూర్తిగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు, ఈ సందర్భంగా అనేక చోట్ల వారికి గుర్తుగా వారిని ఎన్నడూ మరవకూడదు ప్రజలు ప్రతి ఒక్క హృదయంలోనూ ఉంచుకోవాలనే విదంగా అంబేద్కర్ చిత్రపటాలు ఉప్పు మిల్లి గ్రామంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా ఇన్చార్జి పినిపే సతీష్ చంద్ర, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, ఒర్రే సుబ్బారావు,తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల యువమోర్చా నాయకులు సాయి, నరేంద్ర, జక్కా శ్రీనివాసరావు, గుండారపు శ్రీను, యువకులు మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



డా. బి.ఆర్. అంబేద్కర్134వ జయంతి వేడుకల సందర్భంగా ఒంటిమిట్టలో భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల శాఖ అధ్యక్షుడు శ్రీ భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ:"డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు ు ఆయన ఒక యుగోద్ధాత. ఆయన చూపిన దారిలో నడవడమే నిజమైన నివాళి." అని భావోద్వేగంగా పేర్కొన్నారు.సమానత్వం, హక్కుల పరిరక్షణ, మరియు సామాజిక న్యాయంపై స్థానిక నేతల ప్రసంగం స్థానిక యువతలో కొత్త ప్రేరణను నింపింది. అనంతరం, అంబేద్కర్ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కుమార్, పేరూరు కొండయ్య, కత్తి చంద్ర, నరసింహులు, వెంకటసుబ్బయ్య, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
### టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి

ప్రజాభూమి, పులివెందుల



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ 135 వ జయంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మిద్దె. మురళి మాట్లాడుతూ అంబేద్కర్ బతకాలనుకుం టే చాలా గొప్పగా బ్రతికేటోడు కానీ అణగారిన పిల్లల కోసం చదువుల కోసం మహిళల హక్కుల కోసం ఒకానొక దశలోమాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీని విధవరాలు అని గుడిలోకి కూడా రానిచ్చే వారు కాదని అయినా ఈ దేశానికి ప్రధానమంత్రి అయ్యారంటే దానికి కారణం భారత రాజ్యాంగమే అని సాక్షాత్తు ఇందిరా గాంధీ చెప్పారు. మహిళా లోకమా మీరు ఇళ్లల్లో ఏమేమి ఫోటోలు పెట్టుకుం టారో తెలియదు కానీ మీకు సమాన హక్కులు కావాలని పోరాడింది మాత్రం అంబేద్కర్ మాత్రమే.ఈ భూమి మీద నడిచిన దేవుడు అంబేద్కర్ అని వారు అన్నారు

## అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి

ప్రజాభూమి, పులివెందుల



అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభిం చడం జరిగిందని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ నవీన్ కుమార్ రెడ్డి, ఆర్టీసీ సెక్యూరిటీ ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫైర్ స్టేషన్ అధికారి సునీల్ కుమార్ లు అన్నారు. సోమవారం స్థానిక పులివెం దుల అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా వారు కరపత్రాలు విడుదల చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధినిర్వహణలో జీవితాలను ఫణంగా పెట్టి ఈ సంఘటనలో అమరులైన అగ్నిమాపక సిబ్బంది సంస్మరణార్ధము భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరము ఏప్రియల్ 14న అగ్నిమాపక దినోత్సవాన్ని దేశవ్యాప్తముగా జరు పుకోవాలని నిర్ణయించింది అని అందులో భాగంగా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలు ఎలా అదుపు చేయాలి ? ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : మారెడ్డి జయ భరత్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)



భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పులివెం దుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో డా బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి సీనియర్ నేత మారెడ్డి జయ భరత్ రెడ్డి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్క ర్తగా,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధా వి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారతదేశా నికి ఎనలేని సేవలందించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో ని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపా లన చేస్తున్నారని ఆయన అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు ,ఆలోచనలకు అనుగుణంగా పని చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులన్నారు. సమాజంలోని పేద, బడుగు ,బలహీన వర్గాల వెనుకబడిన, పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా డా.బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించాడు అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ గంగాధర్ రెడ్డి, ఎస్సి సెల్ మురళి,మున య్య , బ్రహ్మయ్య,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతితోనే సమ సమాజ నిర్మాణం సాధ్యం
### బిజెపి ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి

ప్రజాభూమి సింహాద్రిపురం టౌన్



బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఏపీ మార్కెట్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, పులివెందుల మండల అధ్యక్షులు వై .నవీన్ పులివెందుల పట్టణంలోని గరండాల్ బ్రిడ్జి సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్తగా అంబేద్కర్ అన్నారు. దేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడటంలో నిబద్దతతో కృషి చేశారని తెలిపారు .అలాగే దళితుల అభ్యున్నతి తో పాటు సమాజంలోని అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలని ఆయన ఆకాంక్షించారు అన్నారు. అందులో భాగంగానే మోడీ అంత్యోదయ సిద్ధాంతం ద్వారా అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అంకిత భావంతో పని చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ బిజెపి నాయకులు లక్ష్మయ్య,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన సోమవారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు.ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్

## కేక్ కట్ చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని పాత ఆర్టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కోలా ప్రసాద్, కోళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్. మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు హాజరై అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. అనంతరం పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఏర్పాటుచేసిన 134వ జయంతి కేకును వారు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ రూపకర్త అని అన్నారు. స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు.కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు అన్నారు.స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ మహిళను రెండవ వివాహం చేసుకున్నా రు అన్నారు. బడుగు బలహీన వర్గాల వెనుకబ డిన పీడిత ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే జయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు. అంతకుముందు గా కోలాప్రసాద్ ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని వారు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, రంగాపురం మధుసూ దన్ రెడ్డి, చంద్రమౌళి, విజయ భాస్కర్ రెడ్డి, సూరి, నగిరిగుట్ట మస్తాన్, గోపాల్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్నస్కార్పియో వాహనం: ఘటన స్థలం వద్దనే ముగ్గురు మృతి

ప్రజాభూమి ఒంటిమిట్ట:







రాజంపేట నుండి కడప వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం ఒంటిమిట్ట సమీపంలోని నడింపల్లి వద్ద కడప నుండి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ బస్సును ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో స్కార్పియో వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు ఘటన వద్దనే మృతి చెందగా ఒక వ్యక్తిని కడప రిమ్స్ హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతులందరూ నంద్యాల జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వారిగా గుర్తించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పోలీసులు తెలిపారు ఘటన జరిగిన వెంటనే సిఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్, సిబ్బందితో ప్రమాద స్థలం వద్దకు చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు ఇదే ప్రమాదంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం ప్రమాదాన్ని తప్పించబోయి వేప చెట్టుకు ఢీకొనడం జరిగింది అందులో ప్రయాణిస్తున్న కానిస్టేబుల్ ఒకరికి స్వల్ప గాయాల య్యాయి అతివేగంగా వచ్చి స్కార్పియో వాహనం ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ప్రమాదం దాటికి స్కార్పియో నుజ్జు నుజ్జు కావడంతోపాటు నలుగురు మృతికి అతివేగమే కారణం అయిందని స్థానిక అభిప్రాయం వ్యక్తం చేశారు మృతదేహాలను కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి ప్రమాద ఘటనపై విచారణ చేపట్టామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంభేడ్కర్ 134 వ జయంతి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లొ గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠం మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి బి జె పి మండల నాయకులు,సి పి మండల నాయకులు, యం ఆర్ పి ఎస్ నాయకులు, పూలమాల వేసి నివార్లు అర్పించారు. మరియు పంచాయతీ సిబంది సచివాలయం సిబంది ప్రజాపరిషత్ భవన్ లొ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్కుమార్, యం.ఆర్.పి.ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్ రావు, చంద్ర శేఖర్, నారాయణ, అంకిరెడ్డి, చలపతి, జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ లు మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలు అందరికీ అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలు కులమత ప్రాంతాలకతీతంగా అందరికీ సమాన అవకాశాలు అందాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాజ్యాంగాన్ని ఇప్పటికే అనేక సవరణల పేరుతో మార్చేసింది అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు తాకట్టు వ్యక్తీ రీతిలో చర్యలు చేపట్టిందని అన్నారు. విభజన హామీలైనటువంటి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కడప ఉక్కు పరిశ్రమ వంటి చట్టసభల్లో రాజ్యాంగబద్ధంగా రాసుకున్న హామీలు ఇచ్చిన ఇప్పటికి అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని విభజన హామీలు అయినటువంటి కడప ఉక్కు పరిశ్రమలు సాధించుకుందాం అని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ రాజ్యాంగం తోనే సమాన హక్కులు
### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే దేశం లోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించబడ్డాయని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక వేంపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు జీవుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. దళిత వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందారని చెప్పారు. న్యాయ కోవిదుడుగా రాజనీ తిజ్ఞుడు గా ప్రపంచ వ్యాప్తం గా గుర్తింపు పొందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా ఘనంగా నివాళు లర్పించడం జరిగిందని చెప్పారు. భారత రాజ్యాంగం ఉన్నంత వరకు అంబేద్కర్ ప్రజల హృదయాల్లో ఉంటాడని చెప్పారు. ఆ పార్టీ సభ్యులు నాగ మల్లిఖార్జున, పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి
### - వేంపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీల భారీ ర్యాలీ- వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు

ప్రజాభూమి, వేంపల్లె




వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేంపల్లె పట్టణంలోనీ ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మర్కస్ మసీదు నుంచి ప్రధాన వీధుల్లో జాతీయ పతాకం, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించి.. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. వక్ఫ్ ఆస్తుల రద్దు, భారతీయ ముస్లింల మతపరమైన, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక గుర్తింపును బలహీన పరిచే అవకాశం కల్పించే నిభందనలను ఈ బిల్లు కలిగి ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇటువంటి చట్టం రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా దేశంలోని అన్ని మతపరమైన మైనారిటీల హక్కులను ధీర్ఘకాలిక ముప్పును కలిగిస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు యొక్క ముస్లిం గుర్తింపును మార్చే చర్య ఆమోదయోగ్యం కాదన్నారు. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు రద్దయేంత వరకు తమ నిరసనలు తెలుపుతూ ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నేతలు ఖాజీ కరిముల్లా, మౌలానా ఇర్షాద్, డా.ఎస్ఎఫ్ బాషా, సాదక్ వలి, మునీర్, మహమ్మద్ షబ్బీర్, షేక్షావలి, రహంతుల్లా, నిసార్, షబ్బీర్, బాబాషరీఫ్, ఖాన్, బాబా ఫక్రుద్దీన్, షాహుల్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్135వ జయంతి



ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలో ని ప్రభుత్వ కార్యాలయంలో సోమవారం డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎండిఓ ముకుంద రెడ్డి, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోనం సరళ, సెక్రెటరీ నరసింహులు, వీరు అందరూ తమ తమ కార్యాలయలలో వారి చేతుల మీదుగా డాక్టర్ భీమ్ రామ్అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారతదేశ న్యాయ నిర్మాణ కర్తగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కున్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల కార్యాల యం సిబ్బంది,వీఆర్వో నాయుడు, ఎం ఆర్ సి కర్రీ మున్నీసా సచివాలయ సిబ్బందితదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు ఆరాధ్యులు అంబేద్కర్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజా భూమి, తిరుపతి



భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్.. కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా, ఒక గొప్ప సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోయారని తుడా మాజీ ఛైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అన్నారు. అసాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారని, అర్థశాస్త్రం, న్యాయశాస్త్రం మరియు రాజనీతి శాస్త్రాలలో అత్యున్నత డిగ్రీలు పొందారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి

ప్రజా భూమి ,రామచంద్రపురం



రామచంద్రపురం మండలం లోని కూడలి నందు ఉన్న అంబేద్కర్ విగ్రహమునందు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ మాట్లాడు తూలి డాక్టర్ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ న్యాయ నిపుణులు, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త, భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన ఒక మహానుభావుడని, కుల, మత, రహిత ఆధునిక భారత దేశం కోసం జీవితకాలం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు ఆరాద్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం



ఒక గొప్ప సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోయారని అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాద్యులని రామచంద్రపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.. 134 వ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైసిపి నాయకులతో కలిసి మండలి కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అన్నారు. అసాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ఏపీలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముది కుప్పం పూర్విత ప్రతిభకు అభివందనలు..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్ధి కుప్పం రూపరామమూర్తిదంపతుల కుమార్తె బుద్ధికుప్పం పూర్విత ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలోఅద్భుతప్రతిభను కనపరచడంతో సర్వత్రా అభినందనలుఅందుకుంటున్నారు. పూర్వితచురుకైనవిద్యార్థిని కావడంతో తిరుపతిలోని ఇంటర్మీడియట్ చైతన్యడాక్టర్స్ అకాడమీబైపీసీలో చేర్పించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో పూర్వితకు 440మార్కులకుగాను 431 మార్కులు సాధించి తల్లిదండ్రులకు తగినగౌరవాన్ని అందించింది. ఈక్రమంలోపూర్వితకు కళాశాలప్రిన్సిపాల్, అధ్యాపకులతో పాటుస్థానికులనుండి ప్రత్యేక అభినందనలు లభించాయి. ఈసందర్భంగా భవిష్యత్తులో ఏమికావాలని కోరుకుంటున్నట్లు పూర్వితను ప్రశ్నించగా" కార్డియాలజీ" డాక్టర్కావాలను కుంటున్నట్లుఆత్మస్థైర్యంతో వెల్లడించింది. ఆమెఆశయంనెరవేరాలనిఆశీర్వదిస్తాం.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఘన నివాళి అర్పించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ గసామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణారావు. పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు చెన్నయ్య గోళ్ళ సతీష్ కుమార్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి

### పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని పంపిణీ చేసిన సిఐ సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు పురస్కరించుకొని మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి .సుబ్బారావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాజంలోనీ ప్రజలకు ప్రజలకు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పేదవారికి అల్పాహారాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లు ఎం. సైదు బాబు, డాక్టర్. ఎం. రాజ మోహన్ రావు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఘనంగా నివాళులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసన సరోజిని ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు సాయంత్రం నాలుగు గంటల సమయం అంబేద్కర్ విగ్రహం దగ్గర దీపాలు వెలిగించి. ఘనంగా నివాళులర్పించిన జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టీవీ కృష్ణారావు జిల్లా మహిళా మోర్చా నాయకురాలు మధ్యల లక్ష్మీదేవి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు గొల్ల సతీష్ కుమార్ పలువురు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# త్రిబుల్ ఐటీ లో ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె





రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు త్రిబుల్ ఐటీ లో ఘనంగా నిర్వహించారు. ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ లో యస్సి ఎస్టీ సెల్ మరియు ఎన్ యస్ యస్ వారు ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న త్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య కుమారస్వామి గుప్తా మరియు అధ్యాపకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం చేసి దాదాపు 32 డిగ్రీలు పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఉన్నతాధికార హెూదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలకు, మూఢ విశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి ఆధునికత దిశగా సంస్కరణలు, శాసన బద్ధం చేయనీయకుండా ఎదురైన వ్యతిరేకతకు ఆయన కేంద్ర మంత్రి వర్గం నుంచి వైదొలిగారని చెప్పారు. అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు. అంబేద్కర్ గారి జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో త్రిబుల్ ఐటీ ఇడుపులపాయ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ డా. రమేష్, ఆర్థిక అధికారి కోటేశ్వరి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. దీప్తి, డా. రత్న కుమారి ఇతర అధ్యాప కులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి

ప్రజాభూమి మార్కాపురం



సామాజిక న్యాయం, సమానత్వానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం క్యాంపస్‌లోని డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో10:30 నిర్వహించగా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వీ అనిల్ కుమార్ మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువతికి ప్రేరణగా నిలవాలి. విద్య, సమానత్వం, స్వేచ్ఛను ప్రతీ ఒక్కరూ అందించుకోవాలన్న ఆయన కలను నెరవేర్చే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్కోఆర్డినేటర్పలువురుఅధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఈ జయంతిని జరుపుకోవడం ఒక గౌరవకార్యం" అని పేర్కొన్నారు. విద్యార్థులు పాల్గొని, అంబేద్కర్ జీవిత సందేశాలను ప్రతిపాదిస్తూ ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం చివర్లో అన్నివర్గాల వారు కలిసి ఆయన ఆశయాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహించిందని కళాశాల వర్గాలు తెలియజేశా.రు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం ట్రైనింగ్ ఐపీఎస్ బొడ్డు హేమంత్.

ప్రజాభూమి,రామచంద్రపురం



భారత రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులు, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కోరారు. సోమవారం రామచంద్రపురం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్లో, 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ హెచ్ ఓ ట్రైనింగ్ ఐపీఎస్ బొడ్డు హేమంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ బొడ్డుహేమంత్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజలకు నిస్వార్ధమైన, జవాబుదారితనముతో కూడిన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు వేసవిలో పక్షుల సంరక్షణ కోసం నీటి కుండలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు శేఖర్, ఈశ్వర్, హెడ్ కానిస్టేబులు, మదన్మోహన్, పరమేశ్వర్ రెడ్డి. వెంకటేష్, త్యాగరాజు, సురేష్, జి గోపి, రమేష్ రాయల్, మహేష్, రమేష్ రెడ్డి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి,, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం లోని కూడలి నందు ఉన్న అంబేద్కర్ విగ్రహమునందు మండల బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు జనార్దన్ చౌదరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ మాట్లాడుతూలి డాక్టర్%శ్రీశ్రీ% అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ న్యాయనిపుణులు, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త, భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన ఒక మహానుభావుడని, కుల, మత, రహిత ఆధునిక భారత దేశం కోసం జీవితకాలం పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగం మరియు సామాజిక సంస్కరణల ద్వారా సమాజంలో ఒక మార్పు తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్ నాయుడు, చండీశ్వర్ రెడ్డి, మునయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు

## మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

### -సీపీఎం జిల్లా నాయకులు జెడ్.పి. శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పట్టణ వీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకొంటాం అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ సర్కిల్ లో ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్ పి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణలు మాట్లాడుతూ, దేశానికి దశ దిశా నిర్దేశించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, లౌకికదేశంగా కొనసాగుతున్నదని తెలిపారు. ప్రపంచంలోనే ఆదర్శవంతంగా భారతదేశం ప్రజాస్వామ్యం కొనసాగుతోందని తెలిపారు. ఇలాంటి రాజ్యాంగం వలన దేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు స్వేచ్ఛ, సౌభ్రాతత్వం కల్పించబడ్డాయని తెలిపారు. కుల నిర్మూలన కోసం కృషి చేసిన అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని దేశంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తోందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కులం మతాలకతీతంగా సమసమాజం కోసం కృషి చేసిన గొప్ప మేధావి అన్నారు. బిజెపి పార్టీకి అంబేద్కర్ జయంతి జరిపే హక్కు లేదని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎందుకు రద్దు చేస్తున్నది సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కెవిపిఎస్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.ఆర్. అంబేద్కర్ జయంతి

## వెలుగొండ స్వామి గౌడ సంఘం సత్రం అధ్యక్షుడిగా దొంత కృష్ణ గౌడ్ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వెలిగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి గౌడ అన్న సత్రం నందు వెలిగొండ వెంకటేశ్వర స్వామి గౌడ అన్నసత్ర నూతన కమిటీ కొరకు ప్రస్తుత అధ్యక్షులు కంచర్ల నడిపి వెంకటేశ్వర్లు గౌడ్ మరియు పెద్దలు ఇల్లూరి రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా దొంతా కృష్ణ గౌడ్ ని నూతన అధ్యక్షులుగాఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కంచర్ల కాశయ్య గౌడ్ గారు మాట్లాడుతూ నూతన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ గత కమిటీ కంటే కూడా నూతన కమిటీ వారు సత్రాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దలు మరో గౌరవాధ్యక్షులు కీర్తి సాయన్న గౌడ్ మాట్లాడుతూ మన గౌడ సత్రానికి త్వరలో భారీ భోజన శాల నిర్మించాలని దానికి కావాల్సిన వనరులు సమకూర్చడంలో నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ గౌడ అన్న సత్ర కమిటీకి ప్రధాన కార్యదర్శిగా దోసపాటి వెంకటేశ్వర్లు గౌడ్ కోశాధికారిగా అలగాని కృష్ణయ్య గౌడ్ గారు, ఉపాధ్యక్షులు దోసపాటి బ్రహ్మం గౌడ్ వేములపాడ, గోరా రంగయ్య గౌడ్ (ముప్పాళ్ళపాడు కంచర్ల శ్రీనివాస్ గౌడ్ రాయవరం దొంత హరి గౌడ్ గారు, ముద్దర్స్ వెంకటేశ్వర్లు గౌడ్ ఖాజీపురం), జాయింట్ సెక్రటరీగాగజ్జ అంకయ్య గౌడ్ కంభం, దోసపాటి వెంకట్ నర్సయ్య గౌడ్ గాజులపల్లె రావుల బాల గురయ్య గౌడ్ చినమనగుండ మల్లాల ఎల్లయ్య గౌడ్ కనిగిరి కార్యవర్గ సభ్యులు దోసపాటి వెంకట్ నర్సయ్య గౌడ్ (చినదాసరి పల్లె), మల్లాల నరసబాబు గౌడ్ కనిగిరిగోరా చెన్నకేశవులు కనిగిరి పంది శ్రీనివాసులు గౌడ్ గుంటూరు జిల్లా, మల్లాల వెంకటేశ్వర్లు గౌడ్ గారు నల్లపాడు కానాల నరసింహ గౌడ్( పెదారికట్ల కంచర్ల నాసరయ్య గౌడ్ కలగట్ల రావుల చెన్నకేశవులు గౌడ్ (చినమనగుండం), దొంత తిరుపతయ్య గౌడ్(రాయవరం), తుళ్లూరి యాలాద్రి గౌడ్ గముల్లపాలెం ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి దోసపాడు బాల గురయ్య గౌడ్ కోశాధికారి దొంత పెద్ద అంకయ్య గౌడ్ గమార్కాపురం గౌడ సంఘ గౌరవ సలహాదారులు బత్తిని శ్రీనివాస రావు గౌడ్ , పెద్దలు కొమర వెంకటేశ్వర్లు గౌడ్ కొమర వెంకట నరసింహారావు గౌడ్ జూపల్లి హనుమయ్య గౌడ్ గతదితరులు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677